# Usage of "may"

ఒక పని జరగడానికి అవకాశం ఉందని లేదా ఒక పని చేస్తామేమో అని చెప్పడానికి 'may' అనే పదాన్ని వాడతాం. 'may' ని వాక్యంలో వాడితే 'పనిని చేస్తారేమో' అనే అర్థం వస్తుంది. 'may not' ని వాడితే 'పని చేయరేమో' అనే అర్థం వస్తుంది. ఈ పద ప్రయోగాలను చూద్దాం.

**Structure of sentences using auxiliary verb (May/Might)**

| Usage | Positive statements | Negative statements |
|---|---|---|
| Future possibility<br>Doubt | I may drive a car.<br>(నేను కారు నడిపిస్తానేమో)<br>It may rain.<br>(వర్షం పడవచ్చు) | I may not drive a car.<br>(నేను కారు నడపనేమో)<br>It may not rain.<br>(వర్షం పడకపోవచ్చు) |

'may' ని ప్రశ్నలో వాడితే ఇంకొకరిని అనుమతి అడిగినట్లు లేదా అర్థించినట్లు (request) అర్థం వస్తుంది.

| Usage | Example |
|---|---|
| Asking one's permission | May I come in sir?<br>(నేను లోపలికి రావచ్చా సర్?) |
| Request | May I speak to Ravi, please?<br>(నేను రవితో కొంచెం మాట్లాడవచ్చా?) |

'may' ని వాడే ఇతర పరిస్థితులు...

| Usage | Example |
|---|---|
| Wish | May God help you!<br>(దేవుడు మీకు సహాయం చేయునుగాక) |
| Fear | Who knows what may happen.<br>(ఏమి జరుగుతుందో ఎవరికి తెలుసు) |
| Hope | I hope that you may succeed.<br>(నువ్వు విజయం పొందాలని నేను ఆశిస్తున్నాను) |
| Question | May I know your name please?<br>(నేను మీ పేరు తెలుసుకోవచ్చా?) |
| Intention | She is running so that she may catch the bus.<br>(ఆమె పరుగెడుతున్నందున బస్సును అందుకోవచ్చునేమో) |

## USAGE OF "MIGHT"

'ఒక పనిని చేస్తామేమో' లేదా 'ఒక పని జరుగడానికి అవకాశం ఎక్కువగా ఉంద'ని చెప్పడానికి 'might' ని వాడతాము.

| Usage | Positive statements | Negative statements |
|---|---|---|
| Future possibility | I might drive a car.<br>(నేను కారు నడిపిస్తానేమో/ నేను కారు నడిపించే అవకాశాలున్నాయి) | I might not drive a car.<br>(నేను కారు నడిపించనేమో/ నేను కారు నడిపించే అవకాశాలు తక్కువగా ఉన్నాయి) |

"might" ని "have" తో, "third form of the verb" తో వాడితే గతంలో ఒక పనిని చేసివుండవచ్చని అర్థం వస్తుంది. "might not" ని "have not" తో, "third form of the verb" తో వాడితే గతంలో ఒకరు ఒక పనిని చేసి ఉండకపోవచ్చు అని అర్థం వస్తుంది.

| Sub | auxiliary verb | | verb - 3. |
|---|---|---|---|
| I | might/might not | have | done. |

(అది నేను చేసి ఉండవచ్చు/ అది నేను చేసి ఉండకపోవచ్చు)

**Passive voice:**

| Sub | auxiliary verb | | verb - 3. |
|---|---|---|---|
| It | may/may not/might/might not | be | done. |

ప్రశ్నలు అడిగేటప్పుడు 'May I know' ను వాడి అడిగితే, మనం ఎదుటి వారికి మర్యాదనిచ్చి పద్ధతిగా అడిగినట్లు ఉంటుంది. 'May I know' తో ప్రశ్నల అడిగేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

'Am, is, are, was, were, will' ఇలాంటి పదాలతో మొదలయ్యే ప్రశ్నలకు ముందు 'May I know' ను కలిపేటప్పుడు ఆ ప్రశ్నలో 'whether' అనే పదాన్ని వాడాల్సి ఉంటుంది. 'May I know'ని ప్రశ్నలతో కలిపేటప్పుడు 'May I know' తర్వాత 'subject'ని వాడి 'Am, is, are, was, were, will'ని వాడాలి.

- Are you going out?
- May I know whether you are going out?
- Were you there when it happened?
- May I know whether you were there when it happened?
- Will you come tomorrow?
- May I know whether you will come tomorrow?

'do, does, did' ఇలాంటి పదాలతో మొదలయ్యే ప్రశ్నలకు ముందు 'May I know'ను కలిపేటప్పుడు ఆ ప్రశ్నలో 'whether' అనే పదాన్ని వాడాల్సి ఉంటుంది. 'May I know'ని ఈ ప్రశ్నలతో కలిపేటప్పుడు 'May I know'ని వాడాక 'do, does, did'ని వాడకూడదు.

- May I know whether you drink tea?
- Does she know you?
- May I know whether she knows you?

(does ని ప్రశ్న నుంచి తీసేసినప్పుడు 'verb'కి 's'ని కలపాలి.)

- Did you meet him yesterday?
- May I know whether you met him yesterday?

(did ని ప్రశ్న నుంచి తీసేసినప్పుడు 'first form of verb' కి బదులుగా 'second form of verb' ని వాడాలి.)

'wh' ప్రశ్నాత్మక పదాలతో మొదలయ్యే ప్రశ్నలకు ముందు May I know ని కలిపేటప్పుడు ఆ ప్రశ్నలో 'whether' ని వాడకూడదు. May I know ని ప్రశ్నలతోకలిపేటప్పుడు, May I know ని వాడాక 'wh' పదాన్ని వాడి ఆ తర్వాత 'subject' వాడాక 'am, is, are, was, were, will' ని వాడాలి.

- Where are you going?
- May I know where you are going
- When will you come?
- May I know when you will come?
- What is your name?
- May I know what your name is?
- What do you drink in the morning?
- May I know what you drink in the morning? (do ని వాడకూడదు)
- Where did you go yesterday?
- May I know where you went yesterday? (did ని వాడకూడదు verb first form ని second form గా మార్చాలి)

Auxiliary verbs గురించి తెలుసుకునేటప్పుడు వాటిలో ఒక పదాన్ని గురించి కాకుండా వాటిని వేరే వాటితో పోల్చి అర్థం చేసుకోవడం చాలా అవసరం. వాటిలో కొన్నింటిని చూద్దాం..

| | |
|---|---|
| I may drive cars.<br>(నేను కార్లు నడిపిస్తానేమో) | I may be able to drive cars.<br>(నేను కార్లు నడిపించ గలుగుతానేమో) |
| He may not come.<br>(అతను రాడేమో) | He may not be able to come.<br>(అతడు రాలేక పోతాడేమో) |
| She may get that job<br>(ఆమె ఆ ఉద్యోగం పొందుతుందేమో) | She might get that job.<br>(ఆమె ఆ ఉద్యోగం పొందుతుందేమో/ ఆమెకు ఆ ఉద్యోగం రావడానికి చాలా అవకాశాలున్నాయి) |
| It may not rain.<br>(వర్షం పడకపోవచ్చు) | It might not rain.<br>(వర్షం పడకపోవచ్చు/ అవకాశాలు తక్కువగా ఉన్నాయి) |
| I may go there.<br>(నేను అక్కడికి వెళ్లవచ్చు/వెళతానేమో) | I will go there.<br>(నేను అక్కడికి వెళతాను/నేను కచ్చితంగా అక్కడికి వెళతాను) |
| I may not attend the wedding.<br>(నేను పెళ్లికి హాజరు కాలేనేమో) | I will not attend the wedding.<br>(నేను పెళ్లికి హాజరు కాను) |
| I might do it.<br>(నేను అది చేస్తానేమో) | I might have done it.<br>(నేను అది చేసి ఉండవచ్చు) |
| I might not participate in that competition.<br>(నేను ఆ పోటీలో పాల్గొననేమో) | I might not have participated in that competition.<br>(నేను ఆ పోటీలో పాల్గొనకపోవచ్చు) |
| Can I come in?<br>(నేను లోపలికి రావచ్చా?)<br>- asking permission - formally | May I come in?<br>(నేను లోపలికి రావచ్చా)<br>- asking permission - formality) |
| Where are you going?<br>(మీరు ఎక్కడికి వెళుతున్నారు?) | May I know where you are going?<br>(మీరు ఎక్కడికి వెళుతున్నారో నేను తెలుసుకోవచ్చా?) |

**Identify the errors in the following sentences and correct them:**

1. I may be go there. **(wrong)**
   I may go there. **(correct)**
   **Reason:** When we use "may" in a statement followed by a "verb" we must not use "be".
2. He may not available today. **(wrong)**
   He may not be available today. **(correct)**
   **Reason:** When we use "may" in a statement followed by an adjective (in fact any word except "the first form of the verb") we must use "be"in it.
3. May I know where are you going? **(wrong)**
   May I know where you are going? **(correct)**
   **Reason:** When we use "may I know" before an already existing question which begins with a "wh" word, after the "wh" word we must use the "subject" and then the "helping verb".
4. May I know do you drink coffee? **(wrong)**
   May I know whether you drink coffee? **(correct)**
   **Reason:** When we use "may I know" before a question which begins with "do" we shouldn't use "do" in it and we must add whether to it.
5. The work may completed within a month. **(wrong)**
   The work may be completed within a month. **(correct)**
   **Reason:** When we use "may" with a "third for of the verb in passive voice, we must use "be" along with it.

## Some commonly used sentences:

- I may get first class.
  (నేను ఫస్ట్ క్లాస్ పొందుతానేమో)
- She may oppose this.
  (ఆమె దీన్ని వ్యతిరేకించవచ్చు)
- I may not get a chance to meet him.
  (నాకు అతణ్ని కలిసే అవకాశం రాకపోవచ్చు)
- He may not agree to this.
  (అతడు దీనికి ఒప్పుకోకపోవచ్చు)
- The Indian team might win this series.
  (భారత జట్టు ఈ సిరీస్‌ని గెలువవచ్చు)
- It might not happen in the near future.
  (రాగలకాలంలో అది జరగక పోవచ్చు)
- He might have killed her for money.
  (అతడు డబ్బు కోసం ఆమెని చంపి ఉండవచ్చు)
- She might not have made that mistake.
  (ఆమె ఆ తప్పుచేసి ఉండకపోవచ్చు)
- May I know whether he is available in the office now?
  (అతడు ఇప్పుడు ఆఫీసులో ఉన్నాడో, లేదో తెలుసుకోవచ్చా?)
- May I know whether you are going out anywhere?
  (మీరు ఎక్కడకైనా వెళుతున్నారా, లేదో తెలుసుకోవచ్చా?)

*-English Academy*

SAKSHI